


నాగోబా ఆలయం బయట క్యూలో నిలబడి ఉన్న భక్తులు


నర్సాపూర్‌లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో పని చేయని స్టీమ్ కుక్కర్లు


అలంకారప్రాయంగా మారిన ఇడ్లి పాత్రల యంత్రం

- జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మూలనపడ్డ స్టీమ్ కుక్కర్లు (ఆవిరి యంత్రాలు)
- 90 శాతం పాఠశాలల్లో తుప్పుపట్టిన వైనం
- వంట మనుషులకు శిక్షణ కరువు
- దశాబ్ద కాలం క్రితం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ
- జిల్లావ్యాప్తంగా 54 పాఠశాలల్లో 19 వేల మందికి పైగా విద్యార్థులు

ఆశయం ఘనం.. ఆచరణలో విఫలం

ఉట్నూర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి స్టీమ్ కుక్కర్లు ఏర్పాటు చేయడం ఎంతో బాగున్నా.. ఆచరణలో పెట్టి అమలు చేయాల్సిన సిబ్బంది విఫలమయ్యారని తెలుస్తుంది. పర్యావరణ రక్షణతో పాటు గ్యాస్ ఆదాయ ఖర్చులను తగ్గించాలని భావించిన గిరిజన సంక్షేమ శాఖ అధికారుల ఆలోచనతో జిల్లాలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలకు స్ట్రీమ్ కుక్కర్‌లను దశాబ్ద కాలం కింద పంపిణీ చే శారు. 90 శాతం ఆశ్రమ పాఠశాలలో ఈ స్టీమ్ కుక్కర్‌లు పనిచేయక మూలన పడవేయడంతో తుప్పు పడుతున్నాయి. రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఉన్నత అధికారుల ఆలోచన మేరకు కొనుగోలు చేసిన స్ట్రీమ్ కుక్క ర్లను(ఆవిరి యంత్రాలు) ప్రతీఒక ఆశ్రమ పాఠశాలలకు పంపించారు. అంతేకాకుండా ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన ఆహారం అందించడానికి కట్టెల పొయ్యిలు వాడుతుండడంతో అడవులు అంతరించి పోతున్నాయిని, పర్యావర ణానికి ముప్పు కలుగుతుందని సంబంధిత అధికారులు భావించారు. ఆశయం బాగానే ఉన్నా.. ఇంకా ఆశ్రమ పాఠశాలలో కొన్నిచోట్ల కట్టెల పొయ్యిలే వాడుతు న్నారు. గ్యాస్ ఖర్చులను ఆదా చేయడానికి కొందరు వార్డెన్లు కట్టెల పొయ్యిలు వాడక తప్పడం లేదని, గ్యాస్ పొయ్యిపైన అన్నం సరిగా ఉడక డం లేదని పేర్కొంటున్నారు. కాగా, జిల్లాలోని 54 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో మొత్తం 19 వేల మందికి పైగా విద్యార్థులు చదువుకుంటున్నారు.

వంట మనుషులకు శిక్షణ కరువు

ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న వంట మనుషలకు స్టీమ్ కుక్కర్ల వాడకంపై అధికారులు శిక్షణ ఇవ్వకపోవడంతో వంట మనుషులు కూడా స్ట్రీమ్ కుక్కర్లను వాడడానికి భయపడుతున్నారు. గత నాలుగేళ్ల క్రితం ఉట్నూర్ మండల కేంద్రంలోని క్రీడా పాఠశాలలో స్ట్రీమ్ కుకర్ పేలి పోవడంతో వంట మనిషికి కాసింత దెబ్బలు తగిలినప్పటికీ ప్రాణపాయం నుంచి బయటపడ్డాడు. ఈ సంఘటన తెలిశాక ఆయా పాఠశాలలో పని చేస్తున్న

(తరువాయి 4వ పేజీలో...)


● ఆశ్రమ పాఠశాలలో వృథాగా ఉన్న బాయిలర్

కుక్‌లకు ట్రైనింగ్ ఇవ్వాలి : అక్బర్, కుక్, ఆశ్రమ పాఠశాల, నర్సాపూర్



ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన రుచికరమైన భోజనం అందించడానికి గిరిజన సంక్షేమ అధికారులు స్ట్రీమ్ కుక్కర్లు తేవడం బాగుంది. కానీ ఆశ్రమ పథకాలలో వంటలు చేస్తున్న సిబ్బందికి శిక్షణలు ఇస్తే బాగుండేది. 54 ఆసరా పాఠశాలలో ఉండగా.. కేవలం నాలుగు పాఠశాలల కుక్‌లకు మాత్రమే శిక్షణ ఇచ్చారు. ఇప్పటికైనా ఆవిరి యంత్రాలకు మరమ్మతులు చేపట్టి కుక్కులకు అవసరమైన శిక్షణ ఇచ్చి వినియోగంలోకి తేవాలి.

పీవో దృష్టికి తీసుకువెళ్లి మరమ్మతులు చేయిస్తాం

: జాదవ్ వసంత్‌రావు, ఇన్‌చార్జి డీడీ, ఉట్నూర్



జిల్లాలోని పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఆవిరి యంత్రాలకు మరమ్మతులు చేయించడం విషయమై ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకు వెళ్తాం. అంతేకాకుండా ప్రాజెక్టు అధికారి అనుమతితో అన్ని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఆవిరి యంత్రాలకు తక్షణమే మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తాం.


రంగుల రాట్నాల వద్ద సందడి

వైభవంగా సాగుతున్న నాగోబా జాతర

● ఆదివారం పూట దర్శనానికి భక్తులు బారులు

ఇంద్రవెల్లి, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేస్లాపూర్‌లో ఆదివాసీల ఆరాధ్య దైవం, రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన నాగోబా జాతర వైభవంగా సాగుతోంది. దర్శనానికి భక్తులు బారులు తీరారు. ఆదివారం సెలవు రోజు కావడంతో భక్తుల తాకిడి పెరిగింది. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివచ్చి గంటల తరబడి క్యూలో నిలబడి నాగోబా దేవతను దర్శనం చేసి మొక్కులు తీర్చుకున్నారు. నాగోబా ఆలయంలో పూజలు చేసిన భక్తులు నాగోబా జాతరలో ఏర్పాటు చేసిన దుకాణ సముదాయల వద్ద ఇంటికి కావల్సిన సామగ్రిని కొనుగోలు చేశారు. రంగుల రాట్నాల వద్ద యవతీ, యువకులతో సందడి వాతావరణం నెలకొంది. జాతరలో ఎలాంటి ఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై దుబ్బాక సునీల్ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రాత్రి వేళల్లో కవ్వాల్ అభయారణ్యంలోకి ప్రవేశం లేదు : ఎఫ్‌డీవో

ఉట్నూర్, ఫిబ్రవరి2(ఆంధ్రజ్యోతి):ఉమ్మడి జిల్లాలోఇన కవ్వాల్ అభయారణ్యంలోకి రాత్రి 9గంటల నుంచి ఉదయం ఆరుగంటల వరకు స్థానికేతర వాహనాలకు అనుమతి లేదని ఈ విషయాన్ని ప్రజలు సానుకూలంగా అర్థం చేసుకోవాలని ఉట్నూర్(ఎఫ్‌డీపీటీ) డివిజన్ ఎఫ్‌డీవో రేవంత్‌చంద్ర ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉట్నూర్ డివిజన్‌లోని కొత్తగూడ చెక్‌పోస్టు నుంచి రాత్రి 9గంటల నుంచి 6గంటల వరకు ఎట్టి పరిస్థితిలో వాహనాలకు అనుమతి ఇవ్వడం జరగదని తెలిపారు. రాత్రి సమయాలలో ప్రత్యామ్నాయంగా గుడిహత్నూర్, జైనూర్ గుండా వెళ్లే రదారులను ఉపయోగించుకోవాలని తెలపారు. స్థానిక వాహనాలకు మాత్రం అనుమతి ఇవ్వడం జరుగుతుందని, ఆధార్‌కార్డు వంటి గుర్తింపుపత్రాలు చూపితే స్థానికులకు అనుమతి ఉంటుందన్నారు. అదేవిధంగా ఎమర్జెన్సీ వాహనాలకు మినహాయింపు ఉంటుందని, ఇందులో ఆర్టీసీ బస్సులు, అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర వాహనాలు వెళ్లడానికి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే సెస్ చార్జీలపై స్థానికేతర వాహనాలకు మినహాయింపు ఉండదని తెలపారు. వన్యప్రాణుల సంరక్షణ అడవులను రక్షించుటకు ఈ నియమాలు కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్ని సానుకూలంగా అర్థం చేసుకొని అటవి అధికారులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

సీజన్-2 క్రికెట్ పోటీల ప్రారంభం

తలమడుగు, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ యువకులు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేంకటేశ్వర ట్రోఫీ సీజన్-2 క్రికెట్ పోటీలను ఆదివారం ప్రారంభించారు. ముందుగా బహుమతి దాతలు వేంకటేశ్వర స్వామికి పూజలు చేసిన అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువ నాయకులు పిడుగు అభిరాంరెడ్డి మాట్లాడుతూ తలమడుగులో గత కొన్నేళ్ల నుంచి ఆలయ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆటల పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రీడలు ఈనెల 19 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపొందిన క్రీడా జట్లకు దాదాపు లక్ష రూపాయల వరకు ప్రథమ, ద్వితీయ, తృతీయ నాలుగో బహుమతులు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి గౌరవ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రామ్‌రెడ్డి, గ్రామ పెద్దలు రవి, శ్రీకాంత్, సంతోష్, బీసీ సంఘం మండల అధ్యక్షుడు రవికాంత్ యాదవ్, నరేష్ యాదవ్, వసీమ్ బహుమతి దాతలు పిడుగు సంజీవరెడ్డి, కాటిపల్లి హరీష్‌రెడ్డి, సామాజిక కార్యకర్త తిరుపతి యాదవ్, తదితరులు ఉన్నారు.

సంఘ బలోపేతానికి కృషి చేయాలి

మావల, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): యాదవ సంఘ బలోపేతానికి జిల్లా కార్యవర్గం కృషి చేయాలని సినీ నిర్మాత డాక్టర్ రవి కిరణ్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం జిల్లా యాదవ సంఘ భవనంలో అధ్యక్షుడు కాడిగిరి రఘువీర్ అధ్యక్షతన ఎగ్జికూటివ్ మీటింగ్ నిర్వహించగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా యాదవ సంఘం బాధ్యు లు కాసవేణి నారాయణ యాదవ్, భీమన్న యాదవ్, పండరి యాదవ్‌ల ఆధ్వర్యంలో జిల్లా కార్యవర్గంను ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా నూతన అధ్యక్షుడిగా అసుర హన్మాండ్లు యాదవ్, ప్రధాన కార్యదర్శిగా మంచాల పెద్ద మల్లయ్య యాదవ్‌లను ఎన్నుకున్నారు. ఇది వరకు జిల్లా అధ్యక్షుడిగా సేవలు అందించిన కాడిగిరి రఘువీరా యాదవ్‌ను శాశ్వత ఆహ్వాన అధ్యక్షుడిగా ప్రకటించారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. ఈ మేరకు డాక్టర్ రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ నూతన జిల్లా కార్యవర్గం యాధవులకు అందుబాటులో ఉండి సంఘ అభివృద్ధికి పాటు పడలన్నారు.గ్రామ మండల కమిటీలు వేసుకొని సంఘాన్ని ముందుకు తీసు కెళ్లాలని సూచించారు. ఇందులో గౌరవ అధ్యక్షుడు నారాయణ యాదవ్, కృష్ణ మీనన్, సుధాకర్ యాదవ్, ప్రకాష్ యాదవ్ గణేష్ యాదవ్, వెంకట్ యాదవ్, ఆశన్న యాదవ్, ప్రఫుల్ యాదవ్, రమేష్ యాదవ్, వెంకట రమణ, సురేందర్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రవికాంత్ యాదవ్‌లు పాల్గొన్నారు.

నేటి నుంచి బుడుందేవ్ జాతర

● మెస్రం గిరిజనుల ఆధ్వర్యంలో పూజలు ● 9 నుంచి జాతరలో క్రీడా పోటీలు ● 15 రోజుల పాటు కొనసాగనున్న ఉత్సవాలు

ఉట్నూర్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లాలోని మెస్రం గిరిజనులు పూజించే ఆరాధ్య దైవం నాగోబా కాగా ఉట్నూర్ మండలంలోని షాంపూర్‌లో వెలసిన బుడుందేవ్ (నందీశ్వరుడు)ని తమ దైవంగా కొలుస్తున్నారు. గత 28న పుష్యమి అమావాస్య సందర్భంగా జన్నారం మండలం కలమడుగు హస్తినమడుగు నుంచి గోదావరి పవిత్ర జలాలు సేకరించి నాగోబా గుడికి చేరుకున్న మెస్రం వంశీయులు మహాపూజ నిర్వహించారు. అక్కడ నాలుగు రోజుల పాటు సంప్రదాయ పూజలు నిర్వహించిన మెస్రం గిరిజనుల ఆధ్వర్యంలో నాగోబా జాతర కొనసాగింది. శనివారం మెస్రం గిరిజనులు మండగాజులు, భేతాల్‌పూజలు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన అనంతరం.. రాత్రికి అక్కడ నుంచి షాంపూర్ బుడుందేవ్ జాతరకు వారి ఎడ్లబండ్ల ద్వారా ప్రయాణం సాగించారు.

● ఏదైనా ఒక ఊరిలో బస

ఇంద్రవెల్లి మండలంలోని కేస్లాపూర్ నాగోబా ఆలయ ప్రాంగణం నుంచి ప్రయాణమైన మెస్రం గిరిజనులు మార్గమధ్యలోని ఒక గ్రామంలో ఆగి బస చేస్తారు. ఆదివరం రాత్రికి బుడుందేవ్ జాతర ప్రాంగణానికి చేరుకొని బస చేసే ముందు తమ వెంట తెచ్చుకున్న పవిత్ర గోదావరి జలాల కళశాన్ని చెట్టుపై ఉంచి పూజ సామగ్రిని నీళ్లకు తాకకుండా బండరాలను పేర్చి భద్రంగా ఉంచుతారు. సోమవారం భుడందేవ్‌కు మెస్రం గిరిజనులు సంప్రదాయ పూజలు నిర్వహించి షాంపూర్ జాతరను ప్రారంభిస్తారు. ఈ జాతర 15 రోజుల పాటు కొనసాగుతుంది. కేస్లాపూర్ జాతరలో వెలసిని వ్యాపార సంస్థలన్నీ నాగోబా జాతర నాలుగున అధికారికంగా ముగుస్తున్నప్పటికీ.. మరో వారం పాటు అక్కడే కొనసాగుతుందని తెలుస్తుంది. మళ్లీ ఆదివారం వరకు అక్కడ వ్యాపార సంస్థలన్ని షాంపూర్ జాతరకు చేరుకొని తమ వ్యాపారాలను ప్రారంభిస్తారు. ఈ జాతరకు సైతం ఉమ్మడి జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు సైతం భారీగా తరలివచ్చి నందీశ్వరుడి రూపంలో ఉన్న భుడందేవుకు పూజలు నిర్వహిస్తారు.


షాంపూర్‌లో జాతరకు ముస్తాబైన బుడుందేవ్ ఆలయం
(ఇన్‌సెట్‌లో ఆలయంలోని వెలసిన బుడుందేవ్)

● తొమ్మిది నుంచి క్రీడా పోటీలు

షాంపూర్‌లోని భుడందేవ్ జాతరలో ఈ నెల 9 నుంచి వాలీబాల్, కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం నాగోరావు తెలిపారు. మెస్రం గిరిజనుల పీఠాధిపతి మెస్రం వెంకట్రావ్ ఆదేవాల మేరకు నిర్వహిస్తున్న ఈ కబడ్డీ వాలీబాల్ పోటీలలో విజేతలకు ప్రథమ బహుమతి రూ.7051, ద్వితీయ రూ.4051 ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఈ నెల 8 వరకు ఎంట్రీ ఫీజు రూ.301 చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



గిరిజన యువత క్రీడల్లో రాణించాలి

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): గిరిజన యువత క్రీడల్లో రాణించాలని మాజీ ఎంపీపీ గంగ్రత్ రమేష్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్ మండలంలోని ఖండాల గ్రామంలో ఇటీవలే జోగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. చిచ్‌దరి ఖానాపూర్ మొదటి బహుమతి రూ.22వేలు, ద్వితీయ బహుమతి ఎత్తగూడ రూ.12 వేలు గెలుపొందింది. ఈ సందర్భంగా క్రికెట్ పోటీల్లో విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జగదీష్ యాదవ్, కుమ్ర రాజు, ప్రకాష్, బుచ్చన్న, అంకుష్, తదితరులు పాల్గొన్నారు.

◄ బహుమతులను అందజేస్తున్న మాజీ ఎంపీపీ గంగ్రత్ రమేష్


ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

సమాజానికి కాంతిరేఖ ఉపాధ్యాయుడు

● బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

బోథ్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో కీలకమైనదని ఉపాధ్యాయుడు సమాజానికి కాంతిరేఖ వంటి వాడని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ పేర్కొన్నారు ఆదివారం బోథ్ మండల విద్యాధికారి కుమ్మరి పోశెట్టి పదవి విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర ఎంతో ఉందని వారు ఎంతోమంది విద్యార్థులను ఉన్నతులుగా తీర్చి దిద్దుతున్నారన్నారు. పదవి విరమణ పొందిన సమాజానికి సేవ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా యువకులను సన్మార్గంలో ఉండే విధంగా పాటుపడాలన్నారు. సమావేశంలో పదవి విరమణ పొందిన మండల విద్యాధికారిని శాలువాతో సన్మానించారు. అనంతరం ఎంఈఓ ఎమ్మెల్యేను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి సంధ్యారాణి, మాజీ సర్పంచులు శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, టౌన్ అధ్యక్షులు ప్రశాంత్, నాయకులు డాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

4 నుంచి ఉర్సు ఉత్సవాలు

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ రూరల్ మండలం చాందా రాజన్న వలీ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ అష్రఫ్ తెలిపారు. ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో మీడియాకు వివరాలను వెల్లడించారు. ఈనెల 4న షాహీ సందల్‌తో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. అలాగే ఈనెల 6న దర్గా ఆవరణలో మహిఫీలే సమ కవ్వాలి కార్యక్రమం, 8న ఉర్స్ కవ్వాలి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

కేంద్ర టెలికాం బోర్డు డైరెక్టర్‌గా రవీందర్

బోథ్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): సోనాల మండల కేంద్రంలో చెందిన బోరే రవీందర్ కేంద్ర టెలికాం బోర్డు డైరెక్టర్గా నియమిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి. దీంతో ఆయనను సోనాల గ్రామానికి చెందిన మిత్రులు ఆదివారం అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ టెలికం రంగానికి చెందిన సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ప్రజలపై వందల కోట్ల రూపాయల భారం మోపుతున్నారు


సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

● మాజీ మంత్రి జోగు రామన్న

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం రామ నామాన్ని వినిపిస్తూ ప్రజలపై వందల కోట్ల రూపాయల భారాన్ని కూడా మోపుతున్నారని మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజమెత్తారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి బడ్జెట్ అంశాల పై తెలంగాణకు జరిగిన అన్యాయంపై ఖండించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగురామన్న మాట్లాడుతూ స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికల ముందు రామనామం జపిస్తూ శ్రీరామరాజ్యం లాంటి పాలన వస్తుంది అనుకున్న జనాలు నమ్మి ఓట్లేసి వేసి గెలిపిస్తే తీరా అదే ప్రజలను మోసం చేయడం జరుగుతుందన్నారు. సీసీఐ పరిశ్రమ, టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు మంజూరు చేయిస్తామని పలికిన స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు వాటిపై స్పందించకుండా ఉండడం వారి అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. గతంలో కేసీఆర్ ఎన్‌ఓసీ ఇవ్వక పోవడంతోనే ఏర్పాటు పనులు ఆగిపోయాయని ప్రశ్నించిన ఎమ్మెల్యే పాయల శంకర్ ప్రస్తుతం ఏర్పాటు విషయంలో ఎవరు అడ్డం వస్తున్నారు తేల్చి చెప్పాలన్నారు. ప్రజలకు సమాధానం చెప్పలేని స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేటీఆర్ టీఎస్ఐఎస్ పరిశ్రమల డెవలప్‌మెంట్‌లో సీసీఐ పరిశ్రమను పునర్ ప్రారంభించాలని అప్పటి హంసరాజ్ గంగారాంతో పలు దఫాలు కలిసి విన్నవించిన స్పందించ లేదన్నారు. స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే వారి దందాలు, రికమండేషన్లు, పైరవీలపై ఉన్న శ్రద్ధ జిల్లా అభివృద్ధి పై చూపించాలని ప్రశ్నించారు. ఇందులో ఇజ్జగిరి నారాయణ, దమ్మాపాల్, కొండ గణేష్, బట్టు సతీష్, అత్తరుల్లా, దేవిదాస్, శ్రీనివాస్, మోర్య సురేందర్, రాహుల్, షేక్‌ఆలం, మహేశ్, తదతరులు పాల్గొన్నారు.

సదా మీ సేవలో...
పత్రిక సరఫరాలో మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నా మరియు కొత్త కాపీ బుక్ చేసుకోవడానికైనా ఈ దిగువ పేర్కొన్న ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు..
ఆదిలాబాద్ - 93983 85917
ఇచ్చోడ - 85000 38312
అసిస్టెంట్ సర్కులేషన్ మేనేజర్: 99854 11454
బ్రాంచ్ మేనేజర్ సెల్: 99854 11451



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పాయల శంకర్

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకే పట్టం కట్టండి

● ఆదిలాబాద్ ఎన్నికల ఇన్‌చార్జి పాయల శంకర్

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థి అంజిరెడ్డికి విద్యావంతులు పట్టం కట్టాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్‌చార్జి పాయల్ శంకర్ కోరారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉన్న పట్టభద్రుల అభ్యర్థి అంజిరెడ్డిని గెలిపిస్తే ప్రశ్నించే గొంతుకగా ప్రజల ముందు ఉంటారని అన్నారు. బీజేపీ సైద్ధాంతిక భావజాలం ఉన్న ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్యకు తొలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

కల్యాణ మండప నిర్మాణానికి భూమిపూజ

ఇచ్చోడ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయ సమీపంలో కళ్యాణ మండప నిర్మాణానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ భూమిపూజ చేశారు. వసంత పంచమి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్మించే కళ్యాణ మండప నిర్మాణ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, గ్రామ పెద్దకాపు నిమ్మల దమ్మరెడ్డి ప్రీతంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, ఎంపీటీసీ శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్షలు జీవితానికి పునాది

● అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి

ఆదిలాబాద్ అర్బన్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): లక్ష్యం ఎంచుకుని ఆ దిశగా సాధన చేస్తే తప్పకుండా జీవితంలో విజయం సాధించి ఉన్నత స్థాయికి ఎదుగుతారని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని విద్యార్థి కళాశాలలో పదవ తరగతి విద్యార్థులకు ఎన్‌ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మాక్ టెస్టు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కంది శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రశ్న పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు జీవితానికి పునాది అని, బాగా చదువుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. త్వరలోనే కేరీర్ గైడెన్స్ పై కేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వర్క్‌షాపు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఇందులో ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర కార్యదర్శి శాంతన్‌రావు, యువజన సంఘ జిల్లా అధ్యక్షుడు సాయి చరణ్‌గౌడ్, ఉపాధ్యక్షుడు సామ రూపేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గిమ్మ సంతోష్‌రావు,రాంరెడ్డి, దేరాకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న కంది శ్రీనివాస్‌రెడ్డి

బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

● డీఎస్‌పీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్

ఇచ్చోడ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నెల లక్ష్మణ్ ఆరోపించారు. ఆదివారం ఆయన ఇచ్చోడలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న తప్పులే కేంద్ర ప్రభుత్వం కూడా అవలంభిస్తుందని బడుగు బలహీన వర్గాలకి ఉచిత విద్యా, వైద్యం ఉపాధి కల్పనలో ఏలాంటి శ్రద్ధ తీసుకోకపోగ రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాకి కేంద్ర బడ్జెట్‌ల ఎలాంటి లబ్ధి చేకూరకపోవడం చాలా బాధకరమన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో అగ్రకుల పార్టీలు అధికారంలో ఉన్నంతవరకు అణగారిన వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతునే ఉంటుందన్నారు. ఆకలి హక్కుల ఉద్యమాలతో పాటు అధికార ఉద్యమాన్ని బలోపేతం చేసి రాజ్యాధికారాన్ని సాధించాలన్నారు. 90శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజలకు అధికారాన్ని సాధించేందకు ధర్మసమాజ్ పార్టీ తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు శేఖర్, లక్ష్మణ్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు లబ్ధి చేకూర్చని బడ్జెట్

బోథ్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో పేద ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్ విమర్శించారు. ఆదివారం బోథ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్‌పీ నాయకులు

మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాను అభివృద్ధిలో మరింత వెనుకకు నెట్టింది అన్నారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నుండి ఎంపీ నలుగురు ఎమ్మెల్యేలను బిజెపి నుంచి గెలిపించిన న్యాయం చేయలేదని విమర్శించారు. అదిలాబాద్‌లో విమానాశ్రయం, నవోదయ విద్యాలయాలు, గిరిజన విద్యాలయాల ఏర్పాటు చేయకపోవడం వల్ల జిల్లా మరింత వెనుక పడుతుందన్నారు. అగ్రవర్ణాలకు వత్తాసు పలికే విధంగా బడ్జెట్ ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి మండల ప్రధాన కార్యదర్శి రమేష్, బజార్హత్నూర్ మండల అధ్యక్షులు నరేష్, దేవేందర్‌లు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపనలో పాల్గొన్న సావాపూర్ గ్రామస్థులు

ఘనంగా సీతారామ విగ్రహ ప్రతిష్ఠాపన

జైనథ్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని సావాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీరామ ఆలయంలో ఆదివారం వేద పండితుల మధ్య సీతారామ లక్ష్మణ విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మాజీ మంత్రి జోగు రామన్న హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఆలయంలో సీతారామ లక్ష్మణ విగ్రహాలతోపాటు ప్రత్యేకంగా ప్రతిష్ఠించిన సద్గురు బాజీరావ్ బాబా విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్ఠించారు. ప్రజలు తమకు ఉన్న చెడు వ్యసనాలను వీడి సన్మార్గం వైపు నడవాలని కోరారు. గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హశింపూర్, సావాపూర్ గ్రామాల మాజీ సర్పంచ్‌లు గుమ్ముల సునిల్, సాంబులు, మాజీ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

7న మహాసభను విజయవంతం చేయాలి : ఎమ్మార్పీఎస్

బోథ్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): ఈనెల 7న హైదరాబాద్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్ సాంస్కృతిక మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ర్యాలీలో పాల్గొని ఎమ్మార్పీఎస్ డిమాండ్ ప్రకారం వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ విగ్రహం వద్ద కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూడా స్వామి, జిల్లా నాయకులు ఆరెల్లి మల్లేష్, పాలెపు గణేష్‌లు పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణ ఆవశ్యకతను వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే చావు డప్పును మోగించాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 7న ప్రతీ మాదిగ డప్పును భుజాన వేసుకొని రావాలని పిలుపునిచ్చారు. ఇందులో రవి, అశోక్, సాగర్, అశోక్, సంతోష్, బోథ్ పట్టణ అధ్యక్షుడు పెనుగంటి రవి, నిపేద గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఆదిలాబాద్ అర్బన్: ఈ నెల 7న హైదరాబాద్‌లో మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వేల గొంతులు, లక్ష డప్పుల మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం ఎదుట జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లపల్లి నవీన్ మాదగ ఆధ్వర్యంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఇందులో నాయకులు సందూరి వినయ్‌సాగర్, గైక్వాడ్ సూర్యంత్, కొత్తపల్లి రాజేశ్వర్, తరుడి శ్రీను, మనోజ్, దర్శనాల పోచన్న, రామంచలక్ష్మణ్, కృష్ణపెల్లి అంకుష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



బోథ్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు



నర్సాపూర్‌లోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల

ఆశయం ఘనం.. ఆచరణలో శూన్యం

(3వ పేజీ తరువాయి...)

వంట మనుషులు సైతం స్ట్రీమ్ కుక్కర్లను ముట్టడం లేదు. అడవులను కాపాడడానికి గ్రామీణ ప్రాంతాల ప్రజలు సైతం కట్టెలు (వంట చెరకు) వాడకుండా నిరోధించడానికి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రభుత్వాలు సబ్సిడీపై గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ.. పాఠశాలల్లో కూడా వంట చెరకు వాడకాన్ని తగ్గించాలని గ్యాస్ పొయ్యిలతో పాటు సిలిండర్లు, స్ట్రీమ్ కుక్కర్లు పంపిణీ చేశారు. అయినప్పటికీ ఆశ్రమ పాఠశాలలో మాత్రం స్ట్రీమ్ కుక్కర్లను పక్కనపెట్టి కట్టెల పొయ్యిలను వాడుతు కూడా గ్యాస్ పొయ్యిలను కూడా వాడుతున్నారు. ఫలితంగా లక్షల రూ పాయలతో కొనుగోలు చేసిన స్ట్రీమ్ కుక్కర్‌లు నర్సాపూర్, ఉట్నూర్, ఏందా, ఇంద్రవెల్లి, సాలెగూడ, పిట్టబొంగరం, రాయిగూడ, కేస్లాపూర్ చైత్ర పండగ లలో ఒక్కొక్కటి రూ.ఐదు లక్షలతో కొనుగోలు చేసిన స్ట్రీమ్ కుక్కర్లు అలంకా రప్రాయంగా మారి తుప్పు పడుతున్నాయి. ఇప్పటికైనా స్ట్రీమ్ కుక్కర్లను వాడకంలోకి తెవడానికి వాటికి మరమ్మతులు చేపట్టి మనుషలకు శిక్షణలు ఇవ్వాల్సిన అవసరం ఉందని పరిశీలకులు అంటున్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

ఇచ్చోడ, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మండలకేంద్రంలోని జాతీయ రహదారి పై ద్విచక్రవాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో ఒకరు మృత్యువాత పడ్డారు. పోలీసులు, స్థానికుల వివరాల ప్రకారం.. మావడ మండలంలోని పులిమడుగు గ్రామానికి చెందని మాడవి రాజు(30) అతని స్నేహితుడైన తులసీరాంతో కలిసి ఇంద్రవెల్లి మండలంలోని నాగోబా జాతరకు వెళ్లి తిరిగి వస్తుండగా దుబార్‌పేట గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై అతివేగంగా నడుపుతూ.. లారీని దాటే క్రమంలో అదుపుతప్పి రోడ్డుపై పడిపోయాడు. దీంతో నోరు, ముక్కు నుంచి రక్తం రావడంతో వారిని స్థానికులు అంబులెన్స్‌లో ఆదిలాబాద్‌లోని రిమ్స్ ఆసుపత్రికి తరలించగా రాజు మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి పెర్కొన్నారు. కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి ఒకరి దుర్మరణం

బోథ్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): మండలంలోని పిప్పల్‌దరి గ్రామంలో ఆదివారం ఉదయం పంట చేనులో విద్యుత్ మేశ్రం కృష్ణ(22) అనే యువకుడు పంట పొలంలో విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాడు. మృతుడి తండ్రి యాదవ్ వివరాల ప్రకారం.. అయన కుమారుడు పిప్పల్‌దరి గ్రామానికి చెందిన చంద్రశేఖర్ వద్ద పాలేరుగా పని చేస్తున్నాడని, అయితే ఆదివారం ఉదయం పంట చేనుకు వెళ్లగా శనగ పంటకు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి షాక్ గురై అక్కడిక్కడే మృతి చెందాడు. కాగా సంఘటన స్థలాన్ని ఇన్‌చార్జి సీఐ కరుణాకర్, ఎస్సై ప్రవీణ్ కుమార్‌లు సందర్శించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

రక్తదానం చేసి.. ప్రాణాలు కాపాడి!

బోథ్, ఫిబ్రవరి 2(ఆంధ్రజ్యోతి): నిర్మల్ జిల్లా ఖానాపూర్‌కు చెందిన మహిళ ఎనిమియా వ్యాధితో బాధపడుతుంటే ఆమెకు అత్యవసరంగా రక్తం అవసరమైంది. దీంతో విషయం తెలుసుకున్న సోనాల మండల కేంద్రానికి చెందిన నవ నిర్మాణ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యుడు పడగల నాగరాజు ఆదివారం నిర్మల్‌లోని కావేరి రక్త నిధికి రక్తం అందించారు. దీంతో పలువురు అభినందించారు.

కొనసాగుతున్న విచారణ..

తాంసి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలం కప్పర్ల గ్రామానికి చెందిన భార్యాభర్తలతోపాటు వారి మరదలు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో రాకేష్(34) ఆయన మరదలు స్పందన (19) మృతిచెందారు. చికిత్స పొందుతూ రాకేష్ భార్య లావణ్య (28) బతికి బయటపడ్డారు. కూతురు ప్రశంసా (10) క్రిమిసంహారకమందు తాగకపోవడంతో ఆమెసేఫ్ అయ్యారు. వీరు ఆత్మహత్యకు చేసుకోవాల్సిన అవసరం ఏమిటన్న విషయంపై పలువురు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. మృతుడు రాకేష్ మాత్రం తాను గతంలో 60 లక్షల వరకు అప్పు ఇచ్చానని, అయితే ఆ అప్పు తీసుకున్న వ్యక్తి తమకు చెల్లించకపోవడంతో తాను అప్పు చేయాల్సి వచ్చిందని తన మరణ వాంగ్మూలంలో పేర్కొన్నారు. దీంతో పోలీసులు పలు కోణాల్లో విచారణ జరుపుతున్నారు. అందరితో అన్యోన్యంగా ఉండే రాకేష్ కుటుంబం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడంతో ఆ గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. మృతుడు అందరికీ సాయం చేస్తూ అందరితో కలిసిమెలిసిగా ఉండే వాడని ఆ గ్రామస్తులు పేర్కొంటున్నారు. అప్పు ఇచ్చిన వ్యక్తి తిరిగి ఇవ్వకపోవడంతో తాను చేసిన అప్పులు చెల్లించలేక తలెత్తుకో లేని పరిస్థితులు నెల కొన్నాయని పేర్కొన్న విషయం కూడా తెలిసింది.

● **ఆత్మహత్యకు గల కారణం ఏమిటో...**

రాకేష్ ఆత్మహత్య చేసుకున్న సంఘటనపై డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి స్థానిక పోలీస్ బృందం పలు రకాలుగా విచారణ చేపట్టారు. రాకేష్ అప్పు ఎవరెవరికి ఇచ్చారు అనే కోణంపై కూడా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ముఖ్యంగా అంతా పెద్ద మొత్తంలో ఎందుకు ఇవ్వాల్సి వచ్చిందన్న విషయంపై కూడా ఆరా తీస్తున్నట్లు సమాచారం. పూర్తి సమాచారం ఒకటి రెండు రోజుల్లో తేలిపోనుందని విషయం కూడా వినిపిస్తోంది.



: భార్య కూతురుతో రాకేష్ (ఫైల్)

- బావ, మరదలు మృతి
- భార్య, కూతురు సేఫ్..
- కప్పర్ల గ్రామంలో విషాదం
- ఆత్మహత్యకు గల కారణం ఏమిటో?
- వివరాలు సేకరిస్తున్న పోలీసులు

● **ప్రైవేట్ వ్యాపారం చేసిన విషయం వాస్తవమేనా...**

మృతుడు రాకేష్ తన మిత్ర బృందం 20 మందితో కలిసి ప్రైవేట్ చిట్టీల వ్యాపారం చేసినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ దందాలో లక్షలు పోయాయని కూడా అంటున్నారు. అసలు ఆ ప్రైవేట్ దందా నిజమేనా.. లేక అపోహల అన్న విషయంపై కూడా పోలీసులు ఆరా తీస్తున్నట్లు తెలిసింది. ఈ ప్రైవేట్ దందాలో ఎవరెవరి హస్తం ఉందన్న విషయంపై కూడా పోలీసులు సమాచారాన్ని సేకరిస్తున్నారు. మొత్తం మీద ఒకటి రెండు రోజుల్లో రాకేష్ ఆత్మహత్య ఎందుకు చేసుకోవాల్సి వచ్చిందో తెలిసే అవకాశాలు ఉన్నాయి.

● **కుటుంబ పెద్దగా ఆరాధించి**

మృతుడు రాకేష్ ది తలమడుగు మండలంలోని ఉమ్మడం గ్రామం చిన్నప్పుడే తల్లితండ్రులను కోల్పోయిన ఈయన తాంసి మండలం కప్పర్లలో ఉండే తన మేనమామ స్వామి ఇంటికి వచ్చాడు. ఇక్కడే చిన్నప్పటినుంచి పెరిగి పెద్దవాడు అయ్యాడు. గత 15 ఏళ్ల సంవత్సరం ఆయన మేనమామ స్వామి మృతి చెందాడు. దీంతో తన మరదలు స్పందన బావమరిది రాజేందర్ లను రాకేష్ పెద్ద చేశాడు. అన్నా చెల్లిని రాకేష్ ఆదరించాడు అక్కున చేర్చుకొని అన్ని తానై పెంచి పెద్ద చేశాడు. స్పందన అన్నకు ఓ ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం కూడా కల్పించాడు. స్పందన జిల్లా కేంద్రంలోని రిమ్స్‌లో ఏఎన్ఎంగా విధులు నిర్వహిస్తుంది. వారి ఇంట్లోనే ఉంటూ చిన్నప్పటి నుంచి పెరిగింది. ఆయనతో పాటు ఆమె కూడా ఆత్మహత్య చేసుకోవడంతో తీవ్ర విషాదం నెలకొంది.

● **స్పందన ఎందుకు ఆత్మహత్య చేసుకోవాల్సి వచ్చిందో...**

బావ అక్కతో పాటే రాకేష్ మరదలు స్పందన సైతం ఎందుకు ఆత్మహత్య చేసుకోవలసి వచ్చిందో అన్న విషయంపై కూడా పోలీసులు వివరాలను సేకరిస్తున్నట్లు సమాచారం. ఇంటి పెద్ద దిక్కుగా ఉన్న అక్క బావలనే కోల్పోతున్నప్పుడు తాను బతికి ఎందుకు ఉండాలన్న ఉద్దేశంతోనే ఆమె సైతం ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు. మృతుడి భార్య లావణ్య ప్రస్తుతం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో కోలు కుంటుంది. ఆమె కనుక పూర్తి సమాచారం అందిస్తే తప్ప వారి ఆత్మహత్యకు అనవాళ్లు దొరకడం కష్టమేనని అంటున్నారు. మొత్తం మీద అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన జిల్లాలో సంచలనం రేపుతోంది.


వెనుకబడిన తరగతుల సంఘం నూతన కార్యవర్గం



ఎన్నికైన వెనుకబడిన తరగతుల సంఘం నూతన కార్యవర్గం

ముథోల్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన ముథోల్ వెనుకబడిన తరగతుల సంఘం నూతన కార్యవర్గం (వీడీసీ)ను ఆదివారం ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. రెండు సంవత్సరాల కాలపరిమితి ముగియడంతోనూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు తెలిపారు. అధ్యక్షులుగా వరగంటి విఠల్, ఉపాధ్యక్షులుగా పి. నగేష్, కార్యదర్శిగా టి. భూమన్న, కోశాధికారిగా జిందంవార్ వెంకటేష్, సహాయ కార్యదర్శిగా టి. దశరథ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆర్. రమేష్, నారాయణ, ఆనంద్, ఎం. సాయినాథ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాక్టికల్ పరిశీలకులుగా అవకాశం ఇవ్వండి



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రైవేట్ అధ్యాపకులు

● ప్రైవేట్ అధ్యాపకులు

నిర్మల్‌రూరల్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో ప్రాక్టికల్ పరిశీలకులుగా ప్రభుత్వ అధ్యాపకులను మాత్రమే నియమించడాన్ని ప్రైవేట్ అధ్యాపకులు నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో ఆదివారం ప్రైవేట్ అధ్యాపకులు మాట్లాడుతూ... అనుభవం ఉన్న ప్రైవేట్ అధ్యాపకులు ఉన్నప్పటికీ కేవలం ప్రభుత్వ అధ్యాపకుడికి 12 రోజుల డ్యూటీ వేయడం సరికాదని, ఇలా డ్యూటీ ఇవ్వడం వలన ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు నష్టపోతారని, అనుభవం ఉన్న ప్రైవేట్ అధ్యాపకులకు డ్యూటీ ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వ అధ్యాపకులకు ఇవ్వడం ఆశ్చర్యాన్ని కలిగించిందని తెలిపారు. అదేవిధంగా త్వరలో జరగబోయే పేపర్ వాల్యుయేషన్ బహిష్కరణ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రైవేట్ అధ్యాపకులు యోగేష్, శ్రీధర్, పురుషోత్తం, రాకేష్, దిలీప్, సంతోష్, కళ్యాణ్, శివ, సుమన్, హరీష్, రజినీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

హమారా సహారా యూత్‌కు పురస్కారం

భైంసా, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): రెవెన్యూ డివిజన్ కేంద్రమైన భైంసా కేంద్రంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్న హమారా సహారా యూత్ వెల్ఫేర్ అండ్ సొసైటీకి మహారాష్ట్రలోని ఖాదిమిన్ ఇ ఉమ్మత్ ఫౌండేషన్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందచేసింది. మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా కేంద్రంలో ఆదివారం జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు హమారా సహారా యూత్ వెల్ఫేర్ అండ్ సొసైటీకి సేవా పురస్కారాన్ని అందచేశారు. సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అయూబ్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మీర్ వాజిద్ అలీ, భైంసా పట్టణ కమిటీ అధ్యక్షుడు తాంజత్ కాషిఫ్, భైంసా మండల అధ్యక్షుడు సయ్యద్ అమ్జాద్‌లు ఫౌండేషన్ ప్రతినిధులు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందించారు. హమారా సహారా యూత్‌వెల్ఫేర్ అండ్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు అయూబ్ అహ్మద్ మాట్లాడుతూ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలిపారు.

వసంత పంచమి ఉత్సవాలకు పటిష్ట భద్రత

● జిల్లా ఎస్పీ డా. జానకీషర్మిల



మీడియాతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ జానకి షర్మిల

బాసర, ఫిబ్రవరి, 2 : (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతి అమ్మవారి పుణ్యక్షేత్రంలో జరుగుతున్న వసంత పంచమి ఉత్సవాల సందర్భంగా పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జానకీ షర్మిల చెప్పారు. ఆదివారం జిల్లా ఎస్పీ అమ్మవారి ఆలయాల పరిసరాల్లో పర్యటించి భక్తుల వసతి సౌకర్యాలను పరిశీలించారు. ఆదివారం వచ్చిన భక్తుల రద్దీ, ఏర్పడ్డ లోపాలను గుర్తించి సోమవారం ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అడిషనల్ ఎస్పీ, ఇద్దరు ఏఎస్పీలు, ఇన్‌స్పెక్టర్‌లు 10, ఎస్‌ఐలు 22, మహిళా ఎస్సైలు 3, ఏఎస్‌ఐలు 15, పోలీసు సిబ్బంది 200 , మహిళా పోలీసు సిబ్బంది 50, హోం గార్డులు 60 మందితో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. గతం కంటే ఈసారి ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు వచ్చారని అయినా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్తగా చర్యలు తీసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏఎస్పీలు అవినాష్ కుమార్, రాజేష్ మీన, ముథోల్ సీఐ మల్లేష్, బాసర ఎస్సై గణేష్ తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించిన బోథ్ విద్యార్థులు

బోథ్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఇటీవల నిర్వహించిన సీవీ రామన్ ఒలంపియాడ్ టాలెంట్ టెస్టులో మండల కేంద్రానికి చెందిన నాగభూషణం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన నోముల లేహన్ రెడ్డి రాష్ట్రస్థాయిలో మూడోర్యాంకు సాధించగా జిల్లా మొదటి ర్యాంకులు మోర రుతిక సాధించింది. రెండవ ర్యాంకు కస్తూరి రుద్రవీణ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషోర్ కుమార్ అభినందించారు. ఈ నెల 16న వీరికి హైద రాబాదులో బహుమతులు అందించనున్నారు.



ర్యాంకులు సాధించిన విద్యార్థులు వీరే

సీసీ రోడ్డు పనులకు భూమి పూజ

దిలావర్‌పూర్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని న్యూలోలంలో ఎంజీఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో చేస్తున్న సీసీ రోడ్డు పనులకు ఆదివారం ఆ గ్రామ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ భూమిపూజ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కట్కం రాజారెడ్డి, ఆర్గుల రమణ, శ్రీహరి, దయాకర్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ గోవిందుల మహేష్, తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న మాజీ సర్పంచ్

కడ్తాల్ వద్ద డీసీఎం బోల్తా

సోన్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడ్తాల్ వై జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన అండర్ బ్రిడ్జి సమీపంలో ఆదివారం మధ్యాహ్నం డీసీఎం బోల్తా పడింది. నిర్మల్ నుంచి ఆర్మూర్ వెళ్లే క్రమంలో కడ్తాల్ వై జంక్షన్ వద్ద నేషనల్ హైవే ఎక్కే క్రమంలో బోల్తా పడడంతో గంటపాటు ట్రాఫిక్ జాంతో వాహనాలు ఆగిపోయాయి. వెంటనే పోలీసులు చేరుకొని ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అండర్ బ్రిడ్జి నిర్మించినప్పటి నుంచి ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు.



బోల్తా పడ్డ డీసీఎం దృశ్యం



సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఆలయం

కన్నుల పండువగా బద్దిపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు

● ఆలయ ప్రాంగణంలో చండీ హోమం ● నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

భైంసా, ఫిబ్రవరి2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని భట్టిగల్లిలో గల బద్దిపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు కన్నుల పండువగాకొనసాగుతున్నాయి. శనివారం ప్రారంభమైన వేడుకలు సోమవారం నిర్వహించే అమ్మవారి విగ్రహ స్థాపనతో ముగియనున్నాయి. వేడుకలలో భాగంగా శనివారం అమ్మవారి విగ్రహనికి జలదివాస్ నిర్వహించిన వేదపండితులు ఆదివారం ధాన్యదివాస్, శయ దివాస్ పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగానే అమ్మవారి ఆలయ ప్రాంగణంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాన్ని పురస్కరించుకొని చండీహోమం నిర్వహించారు. కాలనీ పరిధిలోని పలువురు దంపతులు హోమం పాల్గొన్నాయి. ఉదయం నుంచి రాత్రివరకు ఆలయ ప్రాంగణంలో వివిధ ప్రాంతాల భజన మండలిలు భజన కార్యక్రమాలు చేపట్టాయి.

● నేడు విగ్రహ ప్రతిష్ఠాపన

బద్దిపోచమ్మ ఆలయంలో సోమవారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం జరుగనుంది. ఇందు కోసం గాను ఆలయాన్ని సర్వంగా సుందరంగా ముస్తాబు చేశారు. విద్యుత్ దీపాలతో శోభయమానంగా అలంకరించారు. ఉదయం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య అమ్మవారు కొలువు తీరనున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆద్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించనుంది.



ఆలయ ప్రాంగణంలో యజ్ఞం చేస్తున్న దృశ్యం

ఘనంగా సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ

కుంటాల, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం సరస్వతిదేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు వసంత పంచమి పురస్కరించుకొని కుంటాల హైస్కూల్‌లో 2004-2005 సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని, విద్యార్థులు ఈ విగ్రహ విష్కరణకు ముందుకు వచ్చి ఇట్టి కార్యక్రమం చేపట్టినట్లు స్థానికులు పేర్కొన్నారు. చదువుల తల్లి సరస్వతి దేవికొలువైన జిల్లాలోని అన్నిప్రభుత్వ, ప్రైవేటుపాఠశాలల్లో సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్టిస్తే బాగుంటుందని పలువురు పేర్కొన్నారు.



విగ్రహ ప్రతిష్ఠాపనలో పూర్వ విద్యార్థులు

గజ్జలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తజనం

కుంటాల, ఫిబ్రవరి2 (ఆంధ్రజ్యోతి): ఆదివారం పురస్కరించుకొని కుంటాల గజ్జలమ్మ ఆలయానికి భక్తజనం పోటెత్తింది. ఉదయం నుండే ఆలయ సమీపంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై ఆలయంలో పూజలు నిర్వహించిమొక్కులు తీర్చుకున్నారు.



గజ్జలమ్మ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్న భక్తులు



అమ్మవారి సన్నిధిలో అక్షర శ్రీకారానికి తరలివచ్చిన చిన్నారుల తల్లిదండ్రులు



క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు



గోదావరిలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

బాసరకు పోటెత్తిన భక్తులు

● వసంత పంచమి వేడుకలకు భారీగా భక్తుల హాజరు ● పెద్దఎత్తున అక్షర శ్రీకార పూజలు

బాసర, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : బాసర సరస్వతి అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. వసంత పంచమి వేడుకల్లో రెండో రోజును పురస్కరించుకొని పెద్దసంఖ్యలో భక్తులు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా పొరుగున ఉన్న మహారాష్ట్ర ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు. ఉదయం 7 గంటల నుంచి భక్తులు అమ్మవారి ఆలయంలో దర్శనం కోసం బారులు తీరారు. దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది.

వందల సంఖ్యలో అక్షర శ్రీకార పూజలు

అమ్మవారి జయంతి రోజైన వసంత పంచమినాడు అక్షర శ్రీకారపూజలు జరిపించుకునేందుకు భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. పంచమి ముహూర్తం రెండు రోజులు ఉండడం ఆదివారం సెలవుదినం కావడంతో చాలామంది భక్తులు అమ్మవారి ఆలయంలో తమ పిల్లలకు అక్షర శ్రీకార పూజలు జరిపించుకున్నారు. ఆలయంలో రద్దీకి అనుగుణంగా మూడు మండపాల్లో అక్షర శ్రీకార పూజలు నిర్వహించారు. పూజల కోసం భక్తులు క్యూలైన్లలో మూడు నుంచి 5గంటల సేపు వేచి చూడాల్సి వచ్చింది.

కాలినడకన.. బాసరకు భక్తులు

వసంత పంచమిని పురస్కరించుకొని పెద్దసంఖ్యలో అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు రాగా మరికొంత మంది పాదయాత్రతో బాసరకు వచ్చారు. స్వంత ప్రదేశాల నుంచి కాలినడకన బాసర చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. పిల్లలు పెద్దలు అనే తేడా లేకుండా సుదూరప్రాంతాల నుంచి నడుచుకుంటూ వ్యయ ప్రయాసాలతో అమ్మవారి చెంతకు చేరుకున్నారు. నిర్మల్, నిజామాబాద్ జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి మహారాష్ట్ర నుంచి వందల సంఖ్యలో భక్తులు కాలినడకన బాసర చేరుకొని అమ్మవారిని దర్శించుకున్నారు.

భక్తులకు తప్పని సమస్యలు

ఈసారి కూడా భక్తులకు అధికారుల ఏర్పాట్ల విషయంలో నిరాశ మిగిలింది. వచ్చిన భక్తులకు ఏర్పాట్లు సరిపోకపోవడంతో అడుగడుగునా ఇబ్బందులు తలెత్తాయి. క్యూలైన్లలో తాగునీరు, మరుగుదొడ్లు, మూత్రశాలలు వంటి తగినస్థాయిలో ఏర్పాటు చేయకపోవడంతో భక్తులు ఇక్కట్లు ఎదుర్కొన్నారు. సమాచార బోర్డులు, సహాయ కేంద్రాలు, హెల్ప్ డెస్కులు వంటివి ఏర్పాటు చేయకపోవడంతో ఏ క్యూలైన్ ఎటువైపు ఉందో, ఎక్కడ ఏం జరుగుతుందో తెలియక భక్తులకు గందరగోళం నెలకొంది. పసి పిల్లలతో సమాచారం తెలుసుకుంటూ నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎప్పటిలాగే తూతూ మంత్రంగా ఏర్పాటు చేసి దేవస్థాన అధికారులు చేతులు దులుపుకున్నారు.





ఊరేగింపులో శివసతుల నృత్యాలు

ఘనంగా బోనాల పండుగ

బోథ్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో ఆదివారం బోనాల పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు తలపై బోనాలు ఎత్తుకొని మంగళ హారతులు చేత పట్టుకుని ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసం శివశక్తుల పూనకంతో కార్యక్రమం కొనసాగింది అనంతరం మహిళలు ముత్యాల నల్ల పోచమ్మకు బోనాలు సమర్పించుకున్నారు. కాగా ప్రతీ ఏడాది మాఘ మాసం మొదటి ఆదివారం రోజున వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తామని ఆషాడ మాసంలో బోనాల జాతర ఉంటుందని కమిటీ వారు తెలిపారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client M/S Shriram Finance Ltd, Adilabad branch, agreed to accord loan to Borrower & Property holder : M. BAPU SRIVARDHAN REDDY S/o M. LINGA REDDY. R/o H.NO: 7-1-9, Bhukthapur, DIST: ADILABAD, R/o ,by mortgage of the schedule property mentioned below. The above prospective loanee agreed to create first charge against property mentioned below infavour of my client company. If any person having any title, claim, or objection of what so ever nature may put forth their claims before me within 7 days of this notice. The objection raised afterwards shall be deemed to be "Waived" and not binding on my client company and my client shall proceed further for according above loan.

Schedule of property of Document No. 3279/2007

The House No. 4-3-60/4 (Ground floor) on Plot No.45 "A" Class, Gifted area toatal measuring 1351.50 Sq Fts = 150.16 Sq Yards = 125.72 Sq Miters. out of which plinth area of RCC Roof 825.56 Sq Fts. Situated at Ward No.(4), Block No.(3), National Highway No.7, Bhukthapur, Adilabad. Within the limits of Adilabad Municipality. Within the jurisdiction of Sub-District and Registration District Adilabad.

Bounded as follows: East : Road, **West** : Open area of Plot No. 45 "A" Class, **North:** House of M. Linga Reddy, **South** : H No. 4-3-60/2A.

Schedule of property of Document No.3280/2007

The House Nos. 4-3-60/7, 4-3-60/8, 4-3-60/9 & 4-3-60/9/1 (Ground floor) on Plot No. 45 "A" Class, Gifted area toatal measuring 2327 Sq Fts = 258.55 Sq Yards = 216.46 Sq Miters. out of which plinth area of Rcc roofed Groud Floor 1331.25 Sq Fts & plinth area of Rcc roofed First Floor 1331.25 Sq Fts. Situated at Ward No.(4), Block No.(3), National Highway No.7, Bhukthapur, Adilabad. Within the limits of Adilabad Municipality. Within the jurisdiction of Sub-District and Registration District Adilabad

Bounded as follows: East : Remaining area of Plot No. 45 "A" Class, **West** : National High Way No. 7, **North:** Passage and House of M. Linga Reddy, **South** : Plot No. 44 "A" Class.

Sd/- BIPIN KUMAR PATEL Advocate, Adilabad. Cell: 9440005500



రిమ్స్‌లో ఎన్‌సీడీని ప్రారంభించిన కలెక్టర్



● వైద్య సేవలు అందించే గదులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్ రూరల్, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ ఆస్పత్రిలో ఎన్‌సీడీ క్లినిక్‌ను ఆదివారం కలెక్టర్ రాజర్షిషా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిమ్స్ ఆస్పత్రిలో అసంక్రమిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఎన్‌సీడీ క్లినిక్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. అనంతరం రోగులను పరీక్షించే గది, వ్యాధిగ్రస్తులకు సేవలు అందించే గదులను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఎన్‌సీడీ క్లినిక్‌లో అసంక్రమిక వ్యాధులు బీపీ, మధుమేహం, క్యాన్సర్‌తో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు అన్నిరకాల పరీక్షలు నిర్వహిస్తారని, ఉచితంగా మందులు అందజేస్తారని అన్నారు. కార్యక్రమంలో రిమ్స్‌డైరెక్టర్ జైసింగ్‌రాథోడ్, జిల్లా వైద్యాధికారి రాథోడ్ నరేందర్, ఎన్‌సీడీ జిల్లా కార్యక్రమ అధికారి శ్రీధర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ అశోక్, అదనపు జిల్లా వైద్య అధికారిగజానన్, డీటీసీవో సుమలత పాల్గొన్నారు.

పోచమ్మకు చలి బోనాలు

● పోచమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు ● బోనాల సమర్పణకు మూడు గంటల సమయం

భైంసా, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పోచమ్మ ఆలయానికి ఆదివారం మహిళా భక్తజనం పోటెత్తింది. పోచమ్మ తల్లికి చలి బోనాలు సమర్పించేందుకు మహిళలు భారీగా తరలివచ్చారు. వేకువజా ము 4.30 గంటల నుంచి ప్రారంభమైన బోనాల సమర్పణ రద్దీ అధికంగా ఉండటంతో మధ్యాహ్నం 2గంటల ప్రాంతంలో పూర్తయ్యాయి. బోనాల సమర్పణకు ఒక్కోక్కరికి మూడు గంటల సమ యం పట్టిందంటే భక్తుల తాకిడి ఏ విధంగా ఉందో చెప్పకుండానే తెలిసిపోతుంది. పుష్యమాసం అమావాస్య తదుపరి వచ్చే ఆదివారం పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించడం అనాదిగా వస్తున్న ఆచారం. ఈ క్రమంలో ఆదివారం పట్టణ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన మూడున్నర వేలకు పైగా మంది మహిళలు స్థానిక మహాలక్ష్మీ మందిర ప్రాంతంలోని పోచమ్మ ఆలయాలనికి తరలివచ్చి బోనాలను సమర్పించారు. భక్తిశ్రద్ధలతో పోచమ్మ తల్లితో పాటు మహాలక్ష్మీ అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. తమ కుటుంబ సభ్యులందరికి ఎలాంటి ఆపదలు వాటిల్లకుండా చూడాలంటూ, సుఖ సంతోషాలు ప్రసాదించాలం టూ వేడుకుంటూ పూజలు చేపట్టారు. మాఘ మాసంలో నిర్వహించే ఎలాంటి శుభకార్యాలైన పోచమ్మ తల్లికి బోనాలను సమర్పించిన పిదపనే ఇక్కడి ప్రాంతవాసులు నిర్వహించడం అనవాయితీగా ఉంది. ఆలయ నిర్వాహకులు బోనాల సమర్పణలో మహిళలు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు ప్రణాళికబద్దమైన ఏర్పాట్లు చేపట్టారు. భక్తులరద్దీ దృష్ట్యా వరుసలో వెళ్లి బోనాలు సమర్పించేలా క్యూలైన్ ఏర్పాటు చేయడం మూలంగా ఎలాంటి సమస్యలు ఏర్పడకుండా కార్యక్రమాలన్నీ సజావుగా కొనసాగాయి.మహిళ భక్తులతోపాటు వారి కుటుంబ సభ్యులు మహాలక్ష్మీ మందిరానికి అధికసంఖ్యలో తరలిరావడంతో పరిసర ప్రాంతమంతా కోలాహాలంగా మారింది. వాహనాలు అధికంగా రావడంతో పార్కింగ్ సమస్య ఏర్పడింది. ఈ ప్రాంతంమీదుగా రాకపోకల నిర్వహణకు ఆటంకాలు ఏర్పడ్డాయి.



అమ్మవార్లకు బోనాల సమర్పిస్తున్న భక్తులు



బోనాల సమర్పణకు పోటెత్తిన మహిళా భక్తులు

ఘనంగా చలి బోనాల వేడుక

లక్ష్మణచాంద: మండలంలోని మునిపెల్లి గ్రామంతో పాటు ఆయా గ్రామాల్లో చలి బోనాల వేడుకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. శివరాత్రి పర్వదినానికి ముందు అమావాస్య తరువాత వచ్చే మొదటి ఆదివారం రోజు ప్రత్యేకంగా చలి బోనాల పేరుతో పండగ నిర్వహించటం స్థానికంగా ప్రత్యేక సాంప్రదాయ ంగా కొనసాగుతున్న సంగతి అందరికీ తెలిసిందే. శనివారం రాత్రి వండి ఉంచిన చలి బోనంతో పాటు ఆదివారం ఉదయం వండిన వేడి వేడి తీపి నైవేద్యాన్ని పెరుగుతో కలిసి పోచమ్మ, మహాలక్ష్మి, కట్ట పోచమ్మ, బద్ది పోచమ్మ, జువ్వలవ్వ, గజ్జెలవ్వ తదితర గ్రామ దేవతలందరికీ సమర్పించి తమ ఇంటిల్లిపాదిని క్షేమంగా ఉంచాలని మహిళలు ముఖ్యంగా గృహిణులు వేడుకున్నారు. అనంత రం తమ ఉపవాస దీక్షను విరమించారు. ఈ కార్యక్రమంలో మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మునిపెల్లిలో బోనాలతో మహాలక్ష్మి ఆలయానికి వచ్చిన మహిళలు



కుంటాల ముత్యాలమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో క్యూలో వేచి ఉన్న మహిళలు

కుంటాలలో ఘనంగా బోనాల పండుగ

కుంటాల, ఫిబ్రవరి2 (ఆంధ్రజ్యోతి): కుంటాల మండలంలో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ప్రతియేటా మౌని అమావాస్య అనం తరం వచ్చే మొదటి ఆదివారం రోజు గ్రామదేవతలకు ప్రత్యేకమైన నైవేద్యాలను సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం నుండే గ్రామ దేవతల ఆలయాల వద్ద ప్రజలు బారులు తీరారు. గ్రామ దేవతలకు ప్రీతి పాత్రమైన నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

CUB TRUST AND EXCELLENCE SINCE 1904

సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్

క్రెడిట్ రికవరీ మరియు మేనేజ్‌మెంట్ శాఖ
పరిపాలనా కార్యాలయము : నం. 24-B, గాంధీనగర్,
కుంభకోణం - 612001. ఇ-మెయిల్ ID: crmd@cityunionbank.in
ఫోన్ : 0435-2432322, ఫ్యాక్స్ : 0435-2431746

SARFAESI చట్టం 2002 క్రింద టెండరు - సహిత - వేలం అమ్మకం ప్రకటన

ఋణగ్రహీతలు/హామీదారులు నం.1) మెస్సర్స్ సాయి సుశాంత్ ఆగ్రో ట్రేడర్స్, నం.6-7-32/ఎ, గంజ్ రోడ్, ఆదిలాబాద్-504001. నం.2) శ్రీ గోక మహేందర్ రెడ్డి, తండ్రి గోక లింగా రెడ్డి, ఇ.నం.7-7-44/48/1/18, విద్యానగర్, బస్ డిపో ప్రక్కన, ఆదిలాబాద్-504001. నం.3) శ్రీమతి గోక విజయలక్ష్మి భర్త గోక మహేందర్ రెడ్డి, ఇ.నం. 7-7-44/48/1/18, విద్యానగర్, బస్ డిపో ప్రక్కన, ఆదిలాబాద్-504001. 29.01.2025 నుండి చార్జి చేయబడే తదుపరి వడ్డీ, ఇతర ఖర్చులు, బకాయితో కలిపి 28.01.2025 నాటికి రూ.58,27,174/- (రూపాయలు యాభై ఎనిమిది లక్షల ఇరవై ఏడు వేల ఒక వంద డెబ్బై నాలుగు మాత్రమే)లను రాబట్టుకొనుటకు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూలు 8(6) & 9 క్రింద, SARFAESI చట్టం 2002, క్రింద, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్‌కు తనఖాపెట్టిన దిగువ ఆస్తి / ఆస్తులు బ్యాంక్ అధీకృత అధికారిచే టెండరు-సహిత-బహిరంగ వేలంలో విక్రయించబడును.

మా బ్యాంకుకు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు

షెడ్యూల్-ఎ : (శ్రీ గోక మహేందర్ రెడ్డి తండ్రి గోక లింగారెడ్డికి చెందిన ఆస్తి)
ఆదిలాబాద్, విద్యానగర్, బ్లాక్ నం.7, వార్డు నం.7 వద్ద గల నివాస ఇల్లు ఇ.నం.7-7-44/48/1/18, మొత్తం విస్తీర్ణం 1,170 చ.అడుగులు = 130 చ.గజాలు = 108.83 చ.మీటర్లు, ఇందులో ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1,001 చ.అడుగులు. మొదటి అంతస్తు 852.18 చ.అడుగులు మరియు మొదటి అంతస్తు బాల్కనీ ఏరియా 181.31 చ.అడుగుల ఆర్‌సిసి రూఫ్ మరియు సరిహద్దులు : తూర్పు: రోడ్డు, పశ్చిమం: శేషుబాబు మరియు మహిపాల్ ఇల్లు, ఉత్తరం: మహేందర్‌రెడ్డి ఇల్లు, దక్షిణం : రోడ్డు.

రిజర్వ్ ధర: రూ. 56,00,000/-
(రూపాయలు యాభై ఆరు లక్షలు మాత్రమే)

షెడ్యూల్-బి : (శ్రీ గోక మహేందర్ రెడ్డి తండ్రి గోక లింగారెడ్డికి చెందిన ఆస్తి)
ఆదిలాబాద్, విద్యానగర్, బ్లాక్ నం.7, వార్డు నం.7 వద్ద గల నివాస ఇల్లు ఇ.నం.7-7-44/48/1/18ఏ (7-7-44/48/1/18/3) మొత్తం విస్తీర్ణం 1,170 చ.అడుగులు = 130 చ.గజాలు = 108.83 చ.మీటర్లు, ఇందులో ప్లింత్ ఏరియా గ్రౌండ్ ఫ్లోర్ 1,020 చ.అడుగులు. మొదటి అంతస్తు 780.68 చ.అడుగులు మరియు మొదటి అంతస్తు బాల్కనీ ఏరియా 176.33 చ.అడుగుల ఆర్‌సిసి రూఫ్ మరియు సరిహద్దులు : తూర్పు: రోడ్డు, పశ్చిమం: శేషుబాబు మరియు మహిపాల్ ఇల్లు, ఉత్తరం: జి.మహేందర్‌రెడ్డి ఇల్లు, దక్షిణం : జి.మహేందర్‌రెడ్డి ఇల్లు.

రిజర్వ్ ధర: రూ. 52,00,000/-
(రూపాయలు యాభై రెండు లక్షలు మాత్రమే)

వేలం వివరాలు

టెండరు-సహిత-వేలం అమ్మకం తేది :	ప్రదేశం
12-03-2025	సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదిలాబాద్ శాఖ, 4-3-75/2, హమీద్‌పుర, నేతాజీ చౌక్ సమీపమున, ఆదిలాబాద్ - 504001. టెలిఫోన్‌నం.08732-233905, సెల్ నం.9391729543

టెండరు-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు :
1. కాగోరు బిడ్డర్లు వేలంలో స్వయంగా పాల్గొనవలెను మరియు వ్యక్తిగతంగా పాల్గొనాలి మరియు అందుకు సంబంధించి అతని/ఆమె కొరకే అతను/ఆమె బిడ్డింగ్ వేస్తున్నట్లు వ్రాతపూర్వక ప్రకటన ఇవ్వవలసి ఉంటుంది. 2. కాగోరు బిడ్డర్లు ది మేనేజర్, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్, ఆదిలాబాద్ శాఖ, 4-3-75/2, హమీద్‌పుర, నేతాజీ చౌక్ సమీపమున, ఆదిలాబాద్ - 504001 వారి నుండి టెండరు ఫారాలను పొందవచ్చును. 3. కాగోరు బిడ్డర్లు వారి బిడ్లను "సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్" పేరున తీసిన రిజర్వు ధరలో 10 శాతం బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ రూపంలో ఉన్నదానితోపాటుగా ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.12.00 గం.కు లేదా అలోగా అధీకృత అధికారి, సిటీ యూనియన్ బ్యాంక్ లిమిటెడ్ వారి చిరునామాకు సీల్డు ఎన్వలప్‌లలో నిర్దిష్టపరచిన టెండరు ఫారంలో మాత్రమే వారి బిడ్లను దాఖలు చేయవలెను. 4. ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కాగోరు కొనుగోలుదారు టెలిఫోన్‌నం.08732-233905, సెల్ నం.9391729543లను సంప్రదించవచ్చును. 5. ఆస్తి / ఆస్తులు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా", "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "ఏది ఎక్కడ ఉంటే అదే" ప్రాతిపదికన విక్రయించబడతాయి. 6. ఇందులో తెలిపిన టెండరు-సహిత-వేలం అమ్మకం తేదీన మ.01.00 గం.కు కాగోరు బిడ్డర్ల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడతాయి. [illegible] 7. గెలుపొందిన బిడ్డరు అమ్మకం పూర్తయిన వెంటనే అమ్మకం మొత్తంలో 25% (చెల్లించిన బయానా కలిపి) చెల్లించాలి మరియు మిగిలిన 75% మొత్తమును అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా చెల్లించాలి. [illegible] 8. [illegible] 9. [illegible] 10. [illegible] TDS, GST గెలుపొందిన బిడ్డరే చెల్లించాలి. 11. [illegible]

ప్రదేశం : కుంభకోణం, తేది : 31-01-2025 | అధీకృత అధికారి

నమోదిత కార్యాలయం: 149, T.S.R. (Big) స్ట్రీట్, కుంభకోణం, తంజావూరు జిల్లా, తమిళనాడు-612001, CIN - L65110TN1904PLC001287, టెలిఫోన్ నం.0435-2402322, ఫ్యాక్స్:0435-2431746, వెబ్‌సైట్:www.cityunionbank.com



నేటి ప్రజావాణి రద్దు

నిర్మల్‌రూరల్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌ అభిలాష అభినవ్‌ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించి కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌ ముగిసిన తర్వాత ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని, ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్‌ ఒక ప్రకటనలో కోరారు.

- జిల్లాలో జోరుగా ఇసుక అక్రమ దందా
- లారీల్లో యథేచ్ఛగా తరలింపు
- నిర్మల్‌, భైంసా, నిజామాబాద్‌ లాంటి ప్రాంతాలకు సరఫరా
- ఇసుక లారీల వెంబడి ముందు, వెనక కార్లతో మాఫియా ఎస్కార్ట్‌
- అడ్డుకునేందుకు ప్రయత్నిస్తే దాడులకు వెనకాడని ఇసుక మాఫియా
- చెక్‌పోస్టుల వద్ద పనిచేయని సీసీ కెమెరాలు
- కడెం, ఖానాపూర్‌ కేంద్రంగా జోరుగా ప్రకృతి వనరుల దోపిడీ

ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న కేటుగాళ్లు!



● ఖానాపూర్‌ శివారు ప్రాంతాలలో ట్రాక్టర్లతో డంపు చేస్తున్న ఇసుక (ఫైల్‌)

ఖానాపూర్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ఆదిలాబాద్‌ జిల్లాలోని ఖానాపూర్‌, కడెం ప్రాంతంలో గుట్టుచప్పుడు కాకుండా ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. కొంతమంది కేటుగాళ్లు లారీలలో తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దట్టమైన అడవులు ఉన్న ప్రాంతంగా పేరుగాంచిన ఖానాపూర్‌, పెంబి, కడెం, దస్తురాబాద్‌, ఉడుంపూర్‌ ప్రాంతాలు కవ్వాల్‌ టైగర్‌ జోన్‌ పరిధిలో ఉన్నాయి. ఈ అడవుల్లో సకల జీవజాతులు ఆశ్రయం పొందుతాయి. ఇక్కడి నదుల్లో, వాగుల్లో, సెలయేర్లలో ఇబ్బడి ముబ్బడిగా ఇసుక మేటలున్నాయి. గుట్ట ప్రాంతాల్లో రాళ్లు, నాణ్యమైన మొరం, విలువైన వృక్ష సంపద ఈ ప్రాంతం సొంతం. దీంతో ఇక్కడి విలువైన ప్రకృతి సంపదను అక్రమంగా కొల్లగొట్టి తమ సంపదను పెంచుకోవడమే లక్ష్యంగా దందాలు సాగిస్తున్నారు. అక్రమ దందాను సక్రమంగా నిర్వహిస్తున్నట్లు ప్రపంచానికి కనిపించేలా అన్ని పత్రాలను సృష్టించుకుని ఖానాపూర్‌, కడెం ప్రాంతల నుంచి ప్రకృతి వనరులను తరలిస్తూ కొంతమది కేటుగాళ్లు కోట్ల రూపాయలను కొల్లగొడుతున్నారు. ఇందుకు గాను కాళేశ్వరం నుంచి పొందుతున్న అనుమతులను అడ్డుగా పెట్టుకొని దందాలు సాగిస్తున్నాయి. ఈ దందా సాగించేందుకు కొంతమంది మాఫియాగా ఏర్పడి ఇటు అధికారులను అటు ప్రజాప్రతినిధులను సైతం తమ చెప్పు చేతల్లో పెట్టుకుని తమ లక్ష్యం దిశగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంత జరుగుతున్నా అధికార యంత్రాంగం మామూలుగా తీసుకుంటూ ఈ దందాకు సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఈ అక్రమ దందాకు అడ్డుకట్ట వేయాలని ప్రజల నుంచి వచ్చే ఒత్తిడిని తట్టుకోలేక ఒకరిద్దరు అధికారులు ఈ దందాలను నిలువరించేందుకు ప్రయత్నిస్తే వారిపై సైతం ఇసుక మాఫియా దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు నేరుగా గతంలో ఖానాపూర్‌లో విధులు నిర్వహించిన తహసీల్దార్‌ మీడియా ముఖంగా పేర్కొనడం చర్చనీయాంశమైంది.

ఖానాపూర్‌ ప్రాంత ఇసుకను తరలించేందుకు కాళేశ్వరం ఎత్తుగడ

ఖానాపూర్‌ ప్రాంతంలోని విలువైన ఇసుక నిల్వలను నిర్మల్‌, భైంసా, నిజామాబాద్‌ లాంటి పట్టణాలకు తరలించి కొంతమంది కేటుగాళ్లు కోట్ల రూపాయలను కొల్లగొడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు గాను తమ దందాను సాఫీగా సాగించుకునేలా వీరు కాళేశ్వరం ఇసుక అనుమతులను అడ్డుగా పెట్టుకుంటున్నారని తెలుస్తోంది. కాళేశ్వరం నుంచి ఒక్క లారీలో ఇసుక తీసుకువచ్చి సదరు లారీని వే బిల్‌లో ఉన్న సమయాని కంటే ముందు తమ గమ్యస్థానాన్ని చేరుస్తున్నారని సమాచారం. ముందస్తుగా గమ్యం చేరేందుకు ఇసుక వాహనాన్ని అత్యంత వేగంగా నడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాళేశ్వరం నుంచి తెచ్చిన ఇసుకను అనుకున్న సమయానికంటే ముందే గమ్యస్థానం చేర్చి అక్కడ లారీని ఖాళీ చేసి తిరిగి అదే లారీని అదే వే బిల్‌తో ఖానా పూర్‌, కడెం ప్రాంతాలకు పంపుతున్నట్లు తెలుస్తోంది. అంతకుముందే ఈ ప్రాంతంలోని కొంతమంది ఆయా రాజకీయ పార్టీల నేతలు ఒక బృందంగా ఏర్పడి ప్రాంతాలలో ఇసుక డంపులను పోస్తున్నారు. ఈ లారీలు రాగానే సదరు ఇసుక జేసీబీల సహాయంతో లారీలలో నింపి నిర్మల్‌, భైంసా, నిజామాబాద్‌ లాంటి ప్రాంతాలకు తరలిస్తున్నారని చెబుతున్నారు. ఒక్కో లారీని నింపినందుకు గాను క్షేత్రస్థాయిలో ఉన్న ముఠాకు రూ.20 నుంచి రూ.25వేల వరకు ముట్ట చెబుతారని తెలుస్తోంది. ఇట్టి ఇసుకను నిర్మల్‌, భైంసా, నిజామాబాద్‌ ఆయా ప్రాంతాన్ని బట్టి రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు ధరకు విక్రయిస్తున్నట్లు చెబుతున్నారు. ఎవరైనా అధికారులు సదరు లారీలను ఆపితే కాళేశ్వరం నుంచి తెస్తున్నామని వేబిల్‌ చూపు తున్నారని చెబుతున్నారు. సమయం ఎందుకు దాటిపోయిందని సదరు అధికారులు ప్రశ్నిస్తే వాహనం రిపేర్‌ వచ్చిందని చెబుతూ చాకచక్యంగా ఇసుకను తరలించుకపోతున్నట్లు తెలుస్తోంది. కనీసం ఇసుక ఎక్కడి నుంచి ఎక్కడికి తరలిస్తున్నారో తెలిసేలా వాహనాలకు జీపీఎస్‌ను ఏర్పాటు చేస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వినిపి స్తున్నాయి. మరోపక్క చెక్‌పోస్టల వద్ద ఉన్న సీసీ కెమెరాలు పని చేయడం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ సీసీ కెమెరాలు పని చేస్తేనైనా కాళేశ్వరం నుంచి వచ్చే ఇసుక వాహనం ఎప్పుడు చెక్‌పోస్టలు దాటిందో తెలిసే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

అడ్డుకుంటే దాడులకు సైతం వెనకాడని మాఫియా

ఖానాపూర్‌, కడెం ప్రాంతాల్లోని ఒర్రెలు, సెలయేర్లు, వాగులతోపాటు గోదావరి నది నుంచి ఇసుకను తోడేస్తున్న మాఫియాను అడ్డుకునేందుకు అధికారులు వెనకడుగు వేస్తున్నట్లు చర్చ సాగుతోంది. ఇందుకు కారణం సంబంధిత శాఖల అధికారులకు జిల్లా స్థాయి, మండల స్థాయిలో ముడుపులు ముడుతున్నాయని చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో స్థానికుల ఒత్తిడి మేరకు ఈ ఇసుక తవ్వకాలను అడ్డుకునేందుకు వెళ్లిన అధికారులపై సదరు ఇసుక మాఫియా దాడులకు సైతం తెగబడుతున్నట్లు చెబుతున్నారు. ఈ విషయాన్ని గతంలో ఖానాపూర్‌ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన ఓ అధికారి నేరుగా మీడియా ముఖంగా మాట్లాడుతూ... ఖానాపూర్‌ శివారులోని రెంకోని వాగులో జరుపుతున్న ఇసుక తవ్వకాలను అడ్డుకునేందుకు వెళ్లిన తమ ఆర్‌ఐ సహా ఇతర అధికారుల బృందంపై ఇసుక మాఫియా దాడికి ప్రయత్నించిందని దీంతో అక్కడి నుంచి తమ అధికారులు పరుగులు తీశారని చెప్పుకొచ్చారు. నేరుగా తహసీల్దార్‌ స్థాయిలో ఉన్న ఓ అధికారి ఇసుక మాఫియా తమ అధికారులపై దాడికి ప్రయత్నించిందని మీడియా ముఖంగా చెప్పినప్పటికీ జిల్లా అధికార యంత్రాంగంలో ఎటువంటి కదలిక లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇసుక తవ్వకాలు నిర్వహించే వద్ద కొంతమంది మాఫియా మద్యం తాగుతూ అటుగా ఎవరు వచ్చినా మట్టు పెడతామనేలా వ్యవహరిస్తున్నారని చెబుతున్నారు. తవ్వకాలు జరిపే చోట్ల ఇలా ఉంటే ఇసుకను తరలించేందుకు ఈ మాఫియా మరింత రెచ్చిపోతున్నట్లు చెబుతున్నారు. ఓ ఇసుక లారీ వెళ్తుంటే ఆ లారీకి కిలో మీటరు ముందు ఒక కారు, కిలో మీటరు వెనకాల మరో కారు ఇలా రెండు కార్లలో సుమారు 6 నుంచి పది మంది వరకు ఎస్కార్ట్‌ నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు. ఇసుక వాహనాలను ఆపి వే బిల్‌ను పరిశీలించే అధికారులపై సైతం ఈ ఎస్కార్ట్‌ వాహనాలలో వచ్చే మాఫియా బృందం ఇష్టారీతిన రెచ్చిపోతున్నట్లు చెబుతున్నారు. తమకున్న మందబలంతో వాహనాలను అడ్డుకున్న వారిని ఏదో రకంగా బెదిరించి తమ లారీలను తరలించుకు వెళ్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

క్షేత్రస్థాయిలో కృత్రిమ కొరత..

జిల్లాలో కొనసాగుతున్న ఇసుక అక్రమ దందాకు ఖానాపూర్‌, కడెం ఉమ్మడి మండలాలు ప్రధాన కేంద్రంగా నిలుస్తున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖానాపూర్‌ మండలంలోని తర్లపాడ్‌, పాత తర్లపాడ్‌, ఎల్లాపూర్‌, ఎర్వచింతల్‌, రాజూర, మస్కాపూర్‌, సుర్జాపూర్‌, బాదనకుర్తి ప్రాంతాలతో పాటు పెంబి మండలంలోని మందపెల్లి, పెంబి, కడెం మండలంలోని మద్దిపడగా, చిట్యాల, బెల్లాల్‌, లింగాపూర్‌ ప్రాంతాల్లోని గోదావరి నది, రెంకోని వాగు, పలికేరు వాగు, కడెం వాగుతో పాటు పంట చేలను ఆనుకొని ప్రవహించే ఒర్రెలు, వాగులలో లభించే విలువైన ఇసుకను జేసీబీల సహాయంతో తోడేస్తూ గ్రామాల శివారు ప్రాంతాలలో డంపులు పోస్తున్నారు. కొంతమంది పలు రాజకీయ పార్టీలలో నాయకులుగా చలామణి అయ్యే వ్యక్తులు కలిసి ఈ దందాను సాగిస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా క్షేత్రస్థాయిలో దొరికే ఇసుకను నిర్మల్‌, భైంసా, నిజామాబాద్‌ లాంటి ప్రాంతాలకు లారీలలో తరలిస్తూ క్షేత్రస్థాయిలో కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం వరకు వెయ్యి రూపాయలకు ఒక ట్రిప్పు ఇసుక దొరికే పరిస్థితి నుండి ప్రస్తుతం రూ. 1800 నుంచి రూ. 2000లు వెచ్చించే పరిస్థితికి తీసుకువచ్చారు. దీంతో ఇల్లు కట్టుకునే స్థానికులు అదనపు ధరను వెచ్చించి ఇసుకను కొనుగోలు చేయాల్సిన పరిస్థితి తలెత్తిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలో లభించే ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలించకుండా అడ్డుకట్ట వేసి విలువైన ప్రకృతి సంపదను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

తీన్మార్‌ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు



పోలీస్‌స్టేషన్‌లో తీన్మార్‌మల్లన్నపై ఫిర్యాదు చేస్తున్న నాయకులు

సారంగాపూర్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : వరంగల్‌లో జరిగిన విద్యుత్‌ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనంలో రెడ్డి కులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తీన్మార్‌ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని రెడ్డి సంఘం నాయకులు అన్నారు. ఆదివారం మండలంలో గల పోలీస్‌స్టేషన్‌లో ఆయనపై ఎస్సై సాయికుమార్‌కు ఫిర్యాదు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రెడ్డికులస్తులపై అనుచిత వ్యాఖ్యలు చేసి రెడ్డి కులస్తుల మనోభావాలను దెబ్బ తీశారని, ఆయనపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు భూమారెడ్డి, రాజారెడ్డి, ప్రకాష్‌ రెడ్డి, అఖిలేష్‌ రెడ్డితో పాటు రెడ్డి సంఘం సభ్యులున్నారు.

గ్రామ దేవతలకు బోనాలు

నిర్మల్‌రూరల్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పలు గ్రామాల్లో శనివారం రాత్రి బోనాలను తయారు చేసి ఆదివారం ఉదయం మహిళలు భక్తి శ్రద్ధలతో చలి బోనాలను గ్రామ దేవతలకు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలను ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని, సకాలంలో వర్షాలు కురవాలని మొక్కులను చెల్లించుకున్నారు.

బాధిత కుటుంబానికి ఇన్సూరెన్స్‌ చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న చైర్మన్‌

దిలావర్‌పూర్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బన్సపల్లి గ్రామానికి చెందిన రొడ్డ అమృత్‌ కుటుంబానికి రూ.రెండు లక్షల ఇన్సూరెన్స్‌ చెక్కును పీఏసీఎస్‌ చైర్మన్‌ పీవీ రమణారెడ్డి అందజేశారు. రొడ్డ అమృత్‌ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సభ్యుడు కాగా పీఏసీఎస్‌ ద్వారా ఏడీసీసీ బ్యాంక్‌ నిర్మల్‌లోని మంజులాపూర్‌ బ్రాంచ్‌లో వ్యవసాయ రుణం తీసుకున్నారు. కాగా రైతు అమృత్‌ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ నేపథ్యంలో ఇన్సూరెన్స్‌కు సంబంధించిన రూ.రెండు లక్షల చెక్కును ఏడీసీసీ బ్యాంక్‌ అధికారులు పీఏసీఎస్‌ చైర్మన్‌ పీవీ రమణారెడ్డి చేతుల మీదుగా అమృత్‌ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బ్యాంక్‌ మేనేజర్‌ ఏ.శిరీష్‌గౌడ్‌, డైరెక్టర్స్‌ జి.ముత్యం, జి.పద్మ, గ్రామ మాజీ ఉపసర్పంచ్‌ ప్రభాకర్‌ గౌడ్‌, పీఏసీఎస్‌ సీఈవో సుకుమార్‌, బ్యాంక్‌ సిబ్బంది పాల్గొన్నారు.

7న హైదరాబాద్‌ సభకు మాదిగ డప్పుతో తరలిరావాలి

● ఎంఎస్‌ఎఫ్‌ జాతీయ కార్యదర్శి బిక్కి మురళీకృష్ణ

ఖానాపూర్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 'లక్ష డప్పులు - వేల గొంతులు' భారీ సాంస్కృతిక మహా ప్రదర్శనకు ప్రతి మాదిగడప్పుతో తరలిరావాలని ఎంఎస్‌ఎఫ్‌ జాతీయ కార్యదర్శి బిక్కి మురళీకృష్ణ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం ఖానాపూర్‌లోని అంబేద్కర్‌ నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే విజయోత్సవ డప్పు, చేయకపోతే చావు డప్పు మోగిస్తామన్నారు. అనంతరం హలోమాదిగ చలో హైదరాబాద్‌ పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో చెట్‌పల్లి శంకర్‌, మంద హరీష్‌, జన్నారపు ప్రవీణ్‌ తదితరులున్నారు.

నకిలీ నోట్లను చలామణి చేస్తున్న ఇద్దరి అరెస్టు



సమావేశంలో మాట్లాడుతున్న ఏఎస్పీ

నిర్మల్‌ రూరల్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : నకిలీ నోట్లను చలామణి చేస్తూ పట్టుబడ్డ ఇద్దరిని అరెస్ట్‌ చేసినట్లు ఏఎస్పీ రాజేష్‌ మీనా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శనివారం పట్టణంలోని బస్టాండ్‌ దగ్గర, మంజులాపూర్‌ ఆటోవద్ద తాం డూర్‌ మండలం బొంద్రా గ్రామానికి చెందిన షేక్‌ ఖాదర్‌, కూరగాయలు అమ్మే వ్యక్తికి నకిలీ 500 రూపాయల నోటు ఇవ్వగా గొడవ జరిగింది. అటుగా వెళ్తున్న ఎస్సై అశోక్‌ అతన్ని పట్టుకొని విచారించగా అతనితో పాటు మరో వ్యక్తి బస్టాండ్‌ వద్ద ఉన్నాడని, అతని వద్ద కూడా ఇంకా ఇలాంటి నకిలీ నోట్లు ఉన్నాయని చెప్పాడు. షేక్‌ఖాదర్‌ వద్ద ఉన్న నకిలీ 500ల రూపాయల నోట్లు మొత్తం 40, మొబైల్‌ఫోన్‌ జప్తు చేసి తర్వాత వేరే వ్యక్తి వద్దకు వెళ్లి అతన్ని పట్టుకొని విచారించగా తాండూర్‌ మండలం బొంద్రా గ్రామానికి చెందిన సోంకిడి సురేష్‌ వద్ద తనిఖీ చేయగా నకిలీ 500ల రూపాయల నోట్లు 43, మొబైల్‌ జప్తుచేసినట్లు తెలిపారు. వారిద్దరూ మహారాష్ట్రలోని పర్బాని తాలూకా కోకర్ని గ్రామానికి చెందిన సందీప్‌ దగ్గర నుంచి కొనుక్కొని వచ్చినట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోంది

● శాసనసభ్యులు వెడ్మబొజ్జు పటేల్‌



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్‌



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

పెంబి, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మారుమూల గ్రామీణ ప్రాంతాల రూపురేఖలను మార్చడానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తుందని ఖానాపూర్‌ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జుపటేల్‌ అన్నారు. ఆదివారం మండలంలోని గుమ్మెన, ఎంగ్లాపూర్‌, చాకిరేవు, వస్‌పల్లి, పసుపుల, నాయకపు గూడ, కొలంగూడ, హరిచంద్‌ తాండ, దితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గ్రామ స్తులతో సమావేశమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గత పాలకులు గ్రామాలను అధోగతి పాలు చేశారని, తప్పుడు మాటలు చెప్పి గ్రామాలను అంధకారంలో నెట్టారన్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో బీఆర్‌ఎస్‌ పూర్తిస్థాయిలో విఫలమైందన్నారు. గ్రామాల్లో నీటి, రోడ్డు, కమిటీ హాల్‌, విద్యుత్‌ దీపాల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌ కార్డులు అందజేస్తామని తెలిపారు. అనంతరం వివిధ కారణాలతో మృతిచెందిన వివిధ కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో కాంగ్రెస్‌ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్‌, నాయకులు తులాల శంకర్‌, సుతారి రమేష్‌, బోరె రమేష్‌, మల్లపల్లి స్వామి, కస్తూరి గంగాధర్‌, రమేష్‌, సుద ర్శన్‌, భీమ్‌ రావు, జి. భూమేష్‌, తది తరులు పాల్గొన్నారు.

సభ పోస్టర్‌ ఆవిష్కరణ



పోస్టర్‌ ఆవిష్కరిస్తున్న నాయకులు

నిర్మల్‌ రూరల్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : లక్ష డబ్బులు వెయ్యి గొంతుకలు సభ పోస్టర్లను ఎమ్మార్పీఎస్‌ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎఫ్‌ జాతీయ నాయకులు బిక్కి మురళీకృష్ణ మాదిగ మాట్లాడుతూ... ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఆవశ్యకతను వివరించి రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణను తక్షణం అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్‌ జిల్లా అధ్యక్షులు బొబ్బిలి శ్రీనివాస్‌, ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షులు సాయిచంద్‌, తదితరులు పాల్గొన్నారు.

వసంత పంచమి వేడుకలు

ముథోల్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఆష్ట గ్రామంలో గల భాష్యం స్కూల్‌లో ఆదివారం ఘనంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా పంతులు కేకే శాస్త్రి చేతుల మీదుగా 40 మంది విద్యార్థులకు అక్షర శ్రీకారాలు చేయించినట్లు ప్రిన్సిపాల్‌ మాధవ్‌ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోషకులు పాల్గొన్నారు.

మహా పోచమ్మ ఆలయాల్లో పూజలు

సారంగాపూర్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లోనిల ఆలయాల్లో ఘనంగా పూజలు నిర్వహించారు. మండలంలోని బీరవెల్లి, జాం, స్వర్ణ, కౌట్ల(బీ) గ్రామాలతో పాటు తదితర గ్రామాల్లో మహిళలు నూతన వస్త్రాలను ధరించి బోనాలు తీశారు. మహిళలు బోనాలు తీసుకొని మహా పోచమ్మ దేవాలయాల్లో పూజలు చేశారు. అనంతరం వారి మొక్కులను మొక్కి, పెరుగన్నంను బోనాలుగా సమర్పించారు. అలాగే అడెల్లి మహా పోచమ్మ అలయంలోనూ బోనాలు తీశారు. మహిళలు మొక్కులను మొక్కి పెరుగన్నంను నైవేద్యంగా దేవతలకు సమర్పించారు.

శ్రీ వీరాంజనేయ శివసాయి సమాజ్‌ హుండీ లెక్కింపు



హుండీ లెక్కింపు నిర్వహిస్తున్న కమిటీ

ఖానాపూర్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని శ్రీ వీరాంజనేయ శివసాయి సమాజ్‌ ఆలయ 28వ వార్షికోత్సవ వేడుకలు ముగియడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. శనివారం ఆలయ ఆవరణలో నిర్వహించిన ఈ హుండీ లెక్కింపు సందర్భంగా హుండీ ద్వారా రూ.1,76,950, బాబా మెడలో హారం ద్వారా రూ.24,960, శివ పార్వతుల కల్యాణం ద్వారా రూ.22,700, తైబజార్‌ ద్వారా రూ.37,440, లడ్డు ప్రసాదం ద్వారా రూ.37,500, కొబ్బరికాయల ద్వారా రూ.55,000, కుంకుమార్చన ద్వారా రూ.6,000ల ఆదాయం వచ్చినట్లు ఆలయకమిటీ అధ్యక్షులు అంకం రాజేందర్‌ వెల్లడించారు. ఈ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆలయ హుండీ ఆదాయం మొత్తం రూ.3,60,550 వచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ కోశాధికారి కట్కం శేఖరయ్య, ఆలయ కమిటీ బృందం కరిపే శ్రీనివాస్‌, ద్యావతి రాజేశ్వర్‌, అశోక్‌ రావు, కల్వకుంట్ల నారాయణ, పడాల రాజశేఖర్‌, కొత్తపల్లి సురేష్‌, ఘంటసాల గంగాధర్‌, శెట్టి శ్యామ్‌మోహన్‌ రావు, ఏ.సంజీవ రావు, మడిగెల గంగాధర్‌, జితేందర్‌, వెంకటేష్‌, గోడపురం సందీప్‌, తదితరులున్నారు.

అనుమతి లేకుండా టేకుచెట్లు నరికితే చర్యలు

తానూర్‌, ఫిబ్రవరి 2 (ఆంధ్రజ్యోతి) : అనుమతి లేకుండా టేకుచెట్లను నరికితే చర్యలు తీసుకుంటామని ఎఫ్‌ఆర్‌వో వేణుగోపాల్‌ అన్నారు. మండలంలోని హిప్నెల్లి తండాకు చెందిన రైతువిఠల్‌ తన వ్యవసాయ పొలంలో ఉన్న టేకు చెట్లను కోలూర్‌ గ్రామానికి చెందిన పాంచాల్‌ వెంకటేశ్‌కు అమ్మాడు. శనివారం వెంకటేశ్‌ చెట్లను నరికి తరలించే క్రమంలో సంబంధిత అధికారులు, పోలీసులు అక్కడికి వచ్చారు. అధికారులకు అందిన సమాచారంతో అటవీశాఖ అధికారులు, పోలీసులు చేరుకొని చెట్లను పరిశీలించారు. పూర్తివివరాలను సేకరించి అనుమతులు లేకుండా చెట్లను నరికినందుకు ఆదివారం వెంకటేశ్‌కు రూ.5వేల జరిమానా విధించినట్లు తెలిపారు.